

## అంగరంగ వైభవంగా ప్రారంభమైన శ్రీ చౌడేశ్వరి మాత ఉత్సవాలు

- కన్నుల పండుగగా గణపతి విగ్రహా ప్రతిష్టాపన
- సుదూర ప్రాంతాల నుండి తరలివచ్చిన భక్తులు

2 పేజీలో...




ESTD : 1999
# విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక
VISION ANDHRA TELUGU DAILY

## ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా

సోమవారం | 27-08-2026 | పేజీలు : 04

# జిల్లాలో ఘనంగా వాసవి మాత జయంతి వేడుకలు

## నెరవేరుతున్నపేదలసొంతింటికల

- చకచకాకొనసాగుతున్నఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులు.
- మంత్రిఆదేశాలతో వేగవంతంగా ఇందిరమ్మఇండ్లనిర్మాణపనులు
- గృహప్రవేశాలతో ఆనందంగా సొంతఇంట్లోకిలబ్ధిదారులు.
- దశల వారీగా బిల్లులు చెల్లిస్తున్న గృహ నిర్మాణ శాఖ అధికారులు



నారాయణపేట, ఏప్రిల్ 26 (విజన్ ఆంధ్ర): పేదవారికి సొంతింటి కల నిజం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని తీసుకువచ్చింది. ఈ పథకం అమలులో భాగంగా ప్రతి లబ్ధిదారుడికి రూ. 5 లక్షలు చెల్లిస్తూ ఉండడంతో పేద ప్రజలు ఇల్లు కట్టుకునేందుకు ఆర్థిక భారం తగ్గుతుంది. నిబంధనల ప్రకారం ప్రభుత్వం రూపొందించిన కొలతల ఆధారంగా నిర్మాణం చేపడితేనే బిల్లులు చెల్లిస్తూ ఉండడంతో లబ్ధిదారులపై ఆర్థిక భారం పడటం లేదు.రాష్ట్ర ప్రభుత్వం కఠినమైన నిబంధనలు అనుసరించకుంటే ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు ఇంటి నిర్మాణ పరిధిని స్థలాన్ని పెంచుకుంటూ పోతూ అప్పుల్లో కూరుకుపోయి నిర్మాణ పనులు ఆలస్యం అయ్యేందుకు అవకాశం ఉంది. రాష్ట్ర పాడి పరిశ్రమల మత్స్య క్రీడలు యువజన శాఖ మంత్రి డాక్టర్ వాకిటిశ్రీహరి ఆదేశాలతో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు వేగవంతంగా కొనసాగుతున్నాయి. ఊట్కూర్ మండలంలోని ఆయా గ్రామాలలో మొదటి విడత 427 ఇండ్లు మంజూరు కాగా ఇందిరమ్మ కమిటీల ఆధ్వర్యంలో 361 ఇళ్లకు ముగ్గులు పోసి ఇంటి నిర్మాణ పనులు ప్రారంభించారు. ఆయా గ్రామాలలో 44 ఇల్లు బేస్మెంట్ దశలో ఉన్నాయి. 124 ఇల్లు బేసిమెంట్ పూర్తి చేసుకుని, ఆ పై స్థాయి పనులు కొనసాగుతున్నాయి. 132 ఇండ్లు స్లాబ్ లెవల్లో నిర్మాణ పనులు కొనసాగుతుండగా 51 ,ఇల్లు గోడల నిర్మాణాలు పూర్తి చేసుకొని స్లాబ్ లెవల్ కు దగ్గరగా ఉన్నాయి. ఆయా గ్రామాలలో 10 ఇందిరమ్మ ఇల్లు పూర్తి చేసుకున్నాయి ఇటీవల పలు గ్రామాలలో ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశాలను నిర్వహించారు. మండలంలోని ఓబులాపూర్, బిజ్వార్ ,కొత్తపల్లి గ్రామాలలో నిర్వహించిన ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవ కార్యక్రమానికి, గృహప్రవేశాలకు కాంగ్రెస్ పార్టీ నాయకులు హాజరయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం లబ్ధిదారులకు ఐదు లక్షలు ఇవ్వడంతో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు..

### సకాలంలో బిల్లులు చెల్లించేందుకు చర్యలు తీసుకుంటున్నాం...

–ప్రేమ, గృహ నిర్మాణ శాఖ ఏఈ. ఊట్కూర్.



ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు క్షేత్రస్థాయిలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పనుల్ని పరిశీలించి దశలవారీగా సకాలంలో బిల్లులు చెల్లించేందుకు చర్యలు తీసుకుంటున్నాం. లబ్ధిదారులు

2 పేజీలో...



పెబ్బేరులోని వాసవిమాత ఆలయంలో జయంతి వేడుకలు



మక్తల్ పట్టణంలో 108 మంది కన్నెపిల్లలచే కలశ ఊరేగింపు



కల్వకుర్తిలో కన్యకా పరమేశ్వరి దేవికి 50 లక్షలతో బంగారు కిరీటం అలంకరణ



వాసవి మాతకు పూజలు చేస్తున్న జిల్లా అధికారులు వాసవి క్లబ్ సభ్యులు




జోగులాంబ గద్వాల జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఘనంగా వాసవి మాతకు పూజలు



జిల్లా కలెక్టరేట్‌లో శ్రీ వాసవి మాత జయంతి వేడుకలలో ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి , కలెక్టర్ (రెవిన్యూ) వినోద్ కుమార్




వనపర్తి జిల్లా పోలీసు కార్యాలయంలో వాసవి కన్యక పరమేశ్వరి మాత జయంతి




## ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయాలి

- ఎమ్మెల్యే విజయుడు

3 పేజీలో...

ఆలంపూర్ ఏప్రిల్ 26 (విజన్ ఆంధ్ర):



## ఇందిరమ్మ గృహాల ప్రారంభోత్సవంలో

- ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి

3 పేజీలో...

గద్వాల ఏప్రిల్ 26 (విజన్ ఆంధ్):



## రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం : మంత్రి జూపల్లి కృష్ణారావు

చిన్నంబావి, ఏప్రిల్ 26:(విజన్ఆంధ్ర):

3 పేజీలో...

1 పేజీ తరువాయి

## నెరవేరుతున్నపేదలసొంతింటికల

ప్రభుత్వం రూపొందించిన నియమ నిబంధనలు పాటిస్తేనే వారిపై ఆర్థిక భారం తగ్గుతుందని ఉద్దేశంతో నిర్దిష్ట స్థలంలోనే ఇళ్ల నిర్మాణ పనులు చేపట్టాలని తెలంగాణ ప్రభుత్వం జియో టాకింగ్ చేయడం జరిగింది. లబ్ధిదారులు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను వేగవంతం చేసి సకాలంలో పూర్తి చేసుకోవాలి.లబ్ధిదారులు హంగు ఆర్భాటాలకు పోకుండా ఇండ్లనిర్మాణ పనులు పూర్తి చేసుకుంటే బాగుంటుంది. ఆర్థిక భారం కూడా పడదు. పనులు వేగవంతంగా చేపట్టేందుకు ప్రజాప్రతినిధులు ఇందిరమ్మ కమిటీ సభ్యులు సహకరించాలి.లబ్ధిదారులు ఈ నెలాఖరు వరకు ఇండ్లనిర్మాణపనులు పూర్తి చేసుకోవాలి.

**ఎన్నోఏళ్ల సొంతింటికల నెరవేరబోతుంది..**

–గాల్సుతారమ్మ. పాతపేటవీధి. ఊట్కూర్



ఎన్నో ఏళ్లుగా అద్దె ఇంట్లో అసౌకర్యాల మధ్య జీవనం కొనసాగిస్తున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి వాకిటి శ్రీహరి సహకారంతో సొంతింటి కల నెరవేరబోతుంది. నేను నా భర్త కూలీ పనులు చేసుకుని జీవనం కొనసాగిస్తున్నాం. సొంత ఇంటి కోసం ఎన్నో ఇబ్బందులు పడి గతంలో అధికారులు ప్రజాప్రతినిధులకు వినతి పత్రాలు సమర్పించిన ఇల్లు మంజూరు కాలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మొదటి విడతలో నాకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు కావడంతో ఎంతో సంతోషంగా ఇంటి నిర్మాణ పనులు పైకప్పు వేశాం. వేసవికాలంలోనే ఇంటి నిర్మాణ పనులు పూర్తిచేసుకుని సొంత ఇంట్లోకి వెళ్తున్నామని ఆనందం మాకు పిల్లలకు ఎంతో సంతోషంగాఉంది.

1 పేజీ తరువాయి

## అంగరంగ వైభవంగా ప్రారంభమైన శ్రీ చౌడేశ్వరి మాత ఉత్సవాలు

**– కన్నుల పండుగగా గణపతి విగ్రహ ప్రతిష్టాపన**

**– సుదూర ప్రాంతాల నుండి తరలివచ్చిన భక్తులు**

**నారాయణపేట ఏప్రిల్ 26 (విజన్ ఆంధ్ర):** నారాయణపేట మండల పరిధిలోనిజాజాపూర్ గ్రామంలోని శ్రీ చౌడేశ్వరి దేవాలయం దేవాంగ సమాజం ఆధ్వర్యంలో లోక కళ్యాణార్థం శ్రీ చౌడేశ్వరి మాతకు కుంభోత్సవ వేడుకలు ఆదివారం నుండి అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి ఆదివారం మొదటి రోజు తెల్లవారుజామున అమ్మవారికి అభిషేకం నిర్వహించి ప్రత్యేక పూజలు చేపట్టారు. పురోహితులు వెంకి శాస్త్రి మంత్రోచ్ఛారణలతో మహాగణపతి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాన్ని కన్నుల పండుగగా చేపట్టారు ఉదయం 10 గంటలకు దంపతులచేత యజ్ఞ కార్యక్రమాన్ని కొనసాగింది ఈ సందర్భంగా అమ్మవారి ఉత్సవాలకు వివిధ గ్రామాల భక్తులు తరలివచ్చి అమ్మవారి కుంభోత్సవ కార్యక్రమంలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు అవుతున్నారు అనంతరం మధ్యాహ్నం భక్తులకు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం చేపట్టారు సోమవారం 27 న మహిళల చేత సామూహిక కుంకుమార్చన, కలశ ఊరేగింపు క 28న మంగళవారం కుంభోత్సవ కార్యక్రమం పురందరులచే విశేష కార్యక్రమం చేపట్టేందుకు దేవాంగ సమాజం సభ్యులు అన్ని ఏర్పాట్లను ఇప్పటికే పూర్తి చేశారు. వేడుకలకుదేవాంగ సమాజం సభ్యులతో పాటు గ్రామస్తులు వివిధ గ్రామాల భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీశ్రీశ్రీ చౌడేశ్వరి దేవి అమ్మవారికి కృపాకటాక్షములకు పాత్రులు కావాలని జాజాపూర్ దేవాంగ సమాజం సభ్యులు కోరారు.

## ఇందిరమ్మ ఇళ్ళు ప్రారంభం

**అలంపూర్,ఏప్రిల్ 26(విజన్ ఆంధ్ర):** రాజోలి మండలంలోని ముండ్లదిన్నె గ్రామంలో మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పచ్చర్ల కుమార్ ఆదివారం రోజు ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించారు. గ్రామంలోని మశాపోగు బతుకమ్మ – మశాపోగు రాములు దంపతులు ఇందిరమ్మ ఇంటిని నిర్మించుకున్నారు. మంచి రోజు కావడంతో గృహ ప్రవేశం చేసి పాలు పొంగించుకునే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి హాజరైన మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్, కుమార్,ఎంపిడివో రిబ్బన్ కట్ చేసి వారి ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడువ్తూ ప్రభుత్వం అందజేస్తున్న ఇందిరమ్మ ఇళ్లు పేదలకు వరంలాంటిదని, ప్రతి పేద కుటుంబానికి సొంత ఇల్లు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామంలోని కాంగ్రెస్ నాయకులు, గ్రామ పెద్దలు,యువత తదితరులు పాల్గొన్నారు

## రాష్ట్రంలో దివ్యాంగులకు సంస్కరణలు తీసుకురండి..



**గద్వాల ఏప్రిల్ 26( విజన్ ఆంధ్ర):**జోగులాంబ గద్వాల జిల్లా ధరూరు మండలం నెట్టెంపాడు గ్రామానికి చెందిన వడ్ల మంజుల మాట్లాడుతూరాష్ట్రంలో దివ్యాంగులకు సంస్కరణలు తీసుకురా వాలని అన్నారు. ఈ సంస్కరణలు పటిష్టంగా అమలు చేస్తే దివ్యాంగుల అభివృద్ధి వికాసం చెందుతుందని ఆమే ఒక ప్రకటనలో పేర్కొన్నారు.అలాగే దివ్యాంగులకు విద్యా విధానంలో మార్కులు హాజరు శాతం విషయంలో అలాగే ఫీజు విషయంలో అలాగే తరగతి గదిలో దివ్యాంగులకు మొదటి ప్రధాన్య త ఇచ్చి పాఠశాలల్లో కళాశాలల్లో ముందు బెంచిలో కూర్చునే విధంగా ప్రోత్సహించాలని అన్నారు. విద్యా విధానంలో సంస్కరణలు తీసుకు రావాలి అన్నారు. ప్రభుత్వాలు వైద్య విధాన పరిషత్ లో దివ్యాంగులకు హాస్పటల్లో లిఫ్టు, ర్యాంపులు అదే విధంగా తీవ్ర దివ్యాంగులకు ప్రతి ఇంటికి వెళ్లి డాక్టర్లు ఆరోగ్య పరీక్షలు చేసే విధానాన్ని తీసుకురావాలి అన్నారు. వీటితో పాటు సామాజిక పింఛన్ల భద్రత పటిష్టంగా అమలు చేయాలి అన్నారు. పక్కనున్న పొరుగు రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ సీఎం నారా చంద్రబాబు నాయుడు సామాజిక పింఛన్ల భద్రత అంశంపై 6000/– రూపాయల నుండి 15000/–వేల రూపాయల వరకు తీసుకువచ్చారు. ఆంధ్రప్రదేశ్ అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలో కూడా సామాజిక పింఛన్ల భద్రత ప్రతి దివ్యాంగులకు కల్పించాలని, దీనిపై సంస్కరణలు ప్రభుత్వం చేపట్టాలి అన్నారు. అదేవిధంగా దివ్యాంగులకు పర్సంటేజ్ విషయంలో గతంలో మూడు శాతం ఉండేది ఇప్పుడు5 శాతం ఎందుకు అమలు చేస్తలేరు ఎందుకు సంస్కరణ తీసుకురావడం లేదు ప్రభుత్వాలు అని, ఆమె గుర్తు చేశారు. అన్ని సదుపాయా లు ఉన్నప్పటికీ దివ్యాంగుల చట్టాలు పటిష్టంగా ఎందుకు అమలు చేయరో దీనిపైన సంస్కరణలు తీసుకు రావాలి అన్నారు. ఇది ఇలా ఉండగా గ్రామీణ స్థాయి నుండి రాష్ట్రస్థాయి వరకు అన్ని రంగాలలో అభివృద్ధి పరచాల్సినటు వంటి దివ్యాంగులను దిగువున పడేశారు అన్నట్టు తెలుస్తుంది. వెంటనే ప్రభుత్వం చర్యలు తీసుకుని రాష్ట్రంలో సంస్కరణ లు తీసుకొచ్చి భద్రతకు భంగం కలగకుండా చూడాలని ఆమే అన్నారు.దివ్యాంగులకు దీంట్లో భారీ సంస్కరణలు తీసుకురావాలి అన్నారు. దివ్యాంగుల సంక్షేమం అభివృద్ధి చెందాలంటే ప్రత్యేక మంత్రిత్వ శాఖ కూడా ఏర్పాటు చేయాలని ఆమె ప్రభుత్వానికి ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.

## పేదల సొంతింటి కల సాకారం

**పెబ్బేరు, ఏప్రిల్ 26( విజన్ ఆంధ్ర )**పేదల ఆత్మగౌరవానికి ప్రతీకలైన ఇందిరమ్మ ఇళ్లు వారి జీవితాల్లో కొత్త వెలుగులు నింపుతాయని మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. స్థానిక మున్సిపాలిటీ పరిధిలోని 7,వ వార్డులోని వడ్ల నారాయణ చారి, వడ్ల నాగమ్మ, 8వ వార్డులోని శీలం బిసన్న, శీలం వెంకటేశ్వరమ్మ నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ వేడుకలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా అక్కి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకం ద్వారా సొంత స్థలం ఉండి ఇల్లు లేని నిరుపేదలకు భరోసా లభిస్తుందని పేర్కొన్నారు.

## చదువు ప్రాధాన్యతపై విద్యార్థులకు అవగాహన కలిగించాలి




**గద్వాల ఏప్రిల్ 26 (విజన్ ఆంధ్ర):**అక్షరాస్యతలో వెనుకబడ్డ జోగులాంబ గద్వాల జిల్లాలో విద్యార్థులు తమ చుట్టుపక్కల వారికి చదువు ప్రాముఖ్యతను తెలియజేస్తూ అవగాహన కలిగించాలని అదనపు కలెక్టర్ నర్సింగరావు అన్నారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న సంక్షేమ వారోత్సవాలను పురస్కరించుకొని ఆదివారం బడి బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. గద్వాల పాత బస్టాండ్ నుంచి వివిధ సంక్షేమ వసతి గృహాల విద్యార్థులతో నిర్వహించిన బడిబాట ర్యాలీని అదనపు కలెక్టర్ నర్సింగరావు ముఖ్యఅతిథిగా పాల్గొని జెండా ఊపి ప్రారంభించారు. విద్యార్థులు బడిబాట కార్యక్రమానికి సంబంధించిన ప్లకార్డులను ప్రదర్శిస్తూ నినాదాలు చేస్తూ ముందుకు సాగారు. కృష్ణవేణి చౌరస్తా, రాజీవ్ మార్గం మీదుగా తిరిగి పాత బస్టాండ్ కు చేరుకున్న ర్యాలీ అనంతరం అదనపు కలెక్టర్ మాట్లాడారు. మన జిల్లా అక్షరాస్యతలో వెనుకబడిందని పేరును మార్చేలా బడి ఈడు పిల్లలు ప్రతి ఒక్కరూ చదువుకునేలా కృషి చేయాల్సి ఉందన్నారు. విద్యార్థులు ఖాళీ సమయాల్లో చదువుకోని పెద్దలకు విద్య నేర్పించే బాధ్యత తీసుకోవాలని సూచించారు. చదువు మధ్యలో ఆపేసిన విద్యార్థులు సార్వత్రిక ఎస్ఎస్సి, ఇంటర్, ఇతర ఉన్నత విద్యా కోర్సులు అభ్యసించేందుకు ప్రభుత్వం అవకాశం కల్పిస్తోందన్నారు. సార్వత్రిక విద్యాసంస్థల్లో చేరే విద్యార్థులు తమ పని తాము చేసుకుంటూనే చదువుకునే వెసులుబాటు ఉందన్నారు. చదువుకుంటే ప్రతి మనిషి ఎవరిపై ఆధారపడకుండా జీవించవచ్చని, జీవితంలో ఎలాంటి సమస్యలు వచ్చినా ఎదుర్కొనే ధైర్య సాహసాలు వస్తాయన్నారు. ప్రభుత్వ విద్యా సంస్థలు, వసతి గృహాల్లో విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలపై పెద్ద ఎత్తున ప్రచారం చేస్తూ బడిబాట కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ప్రభుత్వం ఈ విద్యా సంవత్సరం నుంచి ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్నా భోజన సౌకర్యాన్ని కల్పిస్తుందన్నారు. అనంతరం చదువు ప్రాముఖ్యతను వివరిస్తూ అధికారులు, విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి నుషిత, బీసీ సంక్షేమ శాఖ అధికారి అక్బర్ బాషా, ఏఎస్సిడబ్ల్యూఓ నాగరాజు, ధరూరు ఎంఈఓ రవీంద్రబాబు, సెక్టోరియల్ అధికారులు మైఖేల్, ప్రసాద్, జ్యోతి, ఇతర అధికారులు, వార్డెన్లు, వివిధ వసతిగృహాల విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## పోలికపాడు గ్రామంలో యువకుడు మృతి

**గోపాల్ పేట విజన్ ఆంధ్ర ఏప్రిల్ 26:**గోపాల్ పేట్ మండలంలోని పోలికేపాడు చెందిన యూవకుడు కడుపునొప్పి తో మృతి చెందన సంఘటన చోటుచేసుకుంది. పోలికపాడు గ్రామానికి చెందిన హరివీరి లింగయ్య సువర్ణ దంపతుల పెద్ద కుమారుడు శరత్ చంద్ర( 27) ఆదివారం ఉదయం కడుపునొప్పితో బాధపడుతూ తీవ్ర అస్వస్థకు గురై తన ఇంటి ఆవరణంలో కింద పడిపోయాడు గమనించిన కుటుంబ సభ్యులు ఆసుపత్రికి తీసుకెళ్లగా శరత్ చంద్రను పరిశీలించిన డాక్టర్లు మృతి చెందాడని నిర్ధారించారు. యువకుడు శరత్చంద్ర మృతితో గ్రామంలో విషాద చాలు అనుకున్నాయి.

1 పేజీ తరువాయి

## ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయాలి

- ఎమ్మెల్యే విజయుడు

ఆలంపూర్ ఏప్రిల్ 26 (విజన్ ఆంధ్ర):
అలంపూర్ చౌరస్తా: తెలంగాణ రాష్ట్రంలో నిలిచిపోయిన ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలని అలంపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు విజయుడు డిమాండ్ చేశారు. ఆదివారం జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ చౌరస్తాలో భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం బిఆర్ఎస్వీ ఆధ్వర్యంలో చేపట్టిన 'ఫీజు పోరుబాట' కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయుడు మాట్లాడుతూ ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు అందకపోవడంతో వేలాది మంది పేద విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కళాశాల యాజమాన్యాలు సర్టిఫికెట్లు ఇవ్వకపోవడంతో ఉన్నత విద్యకు ఆటంకాలు కలుగుతున్నాయని, ప్రభుత్వం మొండివైఖరి వీడి వెంటనే నిధులను విడుదల చేయాలని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ సమస్యపై బిఆర్ఎస్వీ విద్యార్థి విభాగం మూడు రోజుల పాటు రాష్ట్రవ్యాప్త ఆందోళనలకు పిలుపునిచ్చింది. ఈ మేరకు ఏప్రిల్ 27 సోమవారం రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా కలెక్టరేట్లలో ప్రజావాణి ద్వారా ఫిర్యాదులు అందజేయడం. ఏప్రిల్ 28 మంగళవారం సమస్యను న్యాయస్థానం దృష్టికి తీసుకెళ్లేందుకు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తికి లక్ష పోస్టు కార్డులతో ఫిర్యాదు పంపడం. ఏప్రిల్ 29 బుధవారం రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని డిగ్రీ, వృత్తి విద్యా కళాశాలల బంద్ నిర్వహించడం. విద్యార్థుల హక్కులను కాపాడుకోవడానికి ప్రతి ఒక్కరూ ఈ పోరాటంలో భాగస్వాములు కావాలని పార్టీ శ్రేణులకు, విద్యార్థి లోకానికి బిఆర్ఎస్వీ పిలుపునిచ్చింది. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నాగర్ దొడ్డి వెంకట రాములు, బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఆర్ కిషోర్, బిఆర్ఎస్వీ జిల్లా కో-ఆర్డినేటర్ కుర్వ పల్లయ్య, జిల్లా మత్స్య శాఖ సంఘ అధ్యక్షులు తెలుగు గోపాల్, ఆనంద్ , రఘు రెడ్డి, శ్రీను,కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

1 పేజీ తరువాయి

## రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

చిన్నంబావి, ఏప్రిల్ 26: (విజన్ఆంధ్ర) మొక్కజొన్న రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుందని, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు భరోసా ఇచ్చారు. ఆదివారం వనపర్తి జిల్లా చిన్నంబావి మండల కేంద్రంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసిఎస్) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ఆయన అధికారికంగా ప్రారంభించారు.?ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. కొల్లాపూర్ నియోజకవర్గంలోని ప్రతి రైతుకూ గిట్టుబాటు ధర కల్పించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. మొక్కజొన్న పంటకు ప్రభుత్వం క్వింటాల్‌కు రూ. 2,400 మద్దతు ధర నిర్ణయించిందని, రైతులు దళారులను ఆశ్రయించి తక్కువ ధరకు అమ్ముకొని నష్టపోవద్దని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పక్కాగా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. క్షేత్రస్థాయిలో రైతులకు ఇబ్బంది కలిగితే కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు,అధికారులు, ప్రజలు, ప్రజా ప్రతినిధులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## శివాలయ నిర్మాణ భూమి పూజ



- మున్సిపల్ చైర్మన్ సీఎం సురేష్

అయిజ ఏప్రిల్ 26 (విజన్ ఆంధ్ర): జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మున్సిపాలిటీ పట్టణ పరిధిలోని తుప్పత్రాల గ్రామంలో నూతన శివాలయ నిర్మాణానికి నిర్వహించిన భూమి పూజ కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి అయిజ మున్సిపల్ చైర్మన్ సీఎం సురేష్ ముఖ్య అతిథిగా హాజరై, శాస్త్రోక్తంగా భూమి పూజ నిర్వహించి ఆలయ నిర్మాణ పనులలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ
గ్రామ ప్రజలందరి సహకారంతో ఈ శివాలయాన్ని అత్యంత అద్భుతంగా, భక్తి ఉట్టిపడేలా నిర్మించుకుందామని పిలుపునిచ్చారు. ఆధ్యాత్మిక వాతావరణంలో జరిగిన కార్యక్రమంలో కౌన్సిలర్లు గ్రామ పెద్దలు, యువకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

1 పేజీ తరువాయి

## ఇందిరమ్మ గృహాల ప్రారంభోత్సవంలో ..



గద్వాల ఏప్రిల్ 26 (విజన్ ఆంధ్): గద్వాల నియోజకవర్గంలోని మల్దకల్ మండలం పాల్వాయి గ్రామంలో, గట్టు మండలం పరిధిలోని లింగాపురం, చిన్నోనిపల్లి గ్రామాలలో ఇందిరమ్మ నూతన గృహాలను గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి చేతులమీదుగా రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. మల్దకల్ మండలం పరిధిలోని పాల్వాయి గ్రామంలో లక్ష్మీ కాంత్ రెడ్డి,గట్టు మండలం పరిధిలోని లింగాపురం గ్రామంలో శారదమ్మ భర్త శేఖర్ గౌడ్, చిన్నోనిపల్లి గ్రామంలో జయశ్రీ భర్త హానిమి రెడ్డి లకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కావడం జరిగినది. నూతన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం చేసిన లబ్ధిదారులకు ఎమ్మెల్యే కానుకను అందజేశారు. ఎమ్మెల్యే కి లబ్ధిదారులు శాలువా కప్పి పుష్పగుచ్ఛం ఇచ్చి ఘనంగా సత్కరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూనూతన ఇందిరమ్మ ఇల్లు ను ప్రారంభించిన లబ్ధిదారులకు హార్దిక శుభాకాంక్షలు తెలిపారు. గద్వాల నియోజకవర్గంలో మొదటి విడత లో 3500 ఇందిరమ్మ ఇల్లు మంజూరు కావడం జరిగినది. దాదాపుగా 2000 పైగా ఇండ్లు నిర్మాణం పనులు కొనసాగుతున్న. త్వరగా ఇంటి నిర్మాణం పనులు పూర్తి చేసుకొని గృహ ప్రవేశాలు చేయాలి. ఈ ఇందిరమ్మ రాజ్యంలో ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న పేదింటి ప్రజల సొంతింటి కల ప్రజాపాలన సీఎం రేవంత్ రెడ్డి తో సాధ్యమైనది అని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి నిర్మాణానికి సహకరించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం శ్రీ రేవంత్ రెడ్డి కి, గృహనిర్మాణ శాఖ మంత్రివర్యులు పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి కి గద్వాల నియోజకవర్గ ప్రజలందరి తరఫున ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాజీ చైర్మన్ గట్టు తిమ్మప్ప, మాజీ ఎంపీపీ విజయ్, జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు రాజశేఖర్, సర్పంచ్, మాజీ సర్పంచ్ శివారెడ్డి,నాయకులు , మైలగడ్డ చంద్రశేఖర్, అజయ్, జీవన్ రెడ్డి, మహేశ్వర్ రెడ్డి, సూర్య గౌడ్, జయరామ్ గౌడ్, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## సెల్ఫ్ ఎన్యూమరేషన్ పై అవగాహన :

- అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు భీమ్య నాయక్



వనపర్తి విజన్ ఆంధ్ర బ్యూరో ఏప్రిల్ 26 ఆదివారం అదనపు కలెక్టర్ తన ఛాంబర్ లో ముఖ్య ప్రణాళిక అధికారి హరికృష్ణతో కలిసి ప్రెస్ మీట్ ఏర్పాటుచేసి, సెల్ఫ్ ఏన్యూమరేషన్ గురించి వివరించారు. అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జనగణన 2027 లో భాగంగా జిల్లాలో ఈ ప్రక్రియ చేపట్టుటకు 1139 హౌస్ లిస్టింగ్ బ్లాక్ లను గుర్తించడం జరిగిందని తెలిపారు. ఒక్కొక్క హౌస్ లిస్టింగ్ బ్లాక్లో సుమారు 700 నుంచి 800 జనాభా కవర్ అవుతారని తెలిపారు. ఇట్టి గణన గృహాల లెక్కించడానికి జిల్లాలో మొత్తం 1086 మంది ఎన్యుమరేటర్లు, 193 మంది సూపర్వైజర్లు నియమించి వారికి శిక్షణ ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ జనగణన ప్రక్రియలో భాగంగా మొదటి విడత స్వీయ జనగణన ( సెల్ఫ్ ఎన్యుమరేషన్) ఏప్రిల్ 26వ తేదీ నుంచి మే 10వ తేదీ వరకు కొనసాగనున్నట్లు తెలిపారు. ఈ మొదటి విడత స్వీయ జనగణన అవకాశాన్ని ప్రజలు వినియోగించుకోవాలని సూచించారు. ఇప్పటికే ఈ స్వీయ జన గణన ప్రక్రియలో వనపర్తి శాసనసభ్యులు మేఘారెడ్డి, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి పాల్గొని తమ వివరాలను స్వయంగా నమోదు చేయడం జరిగిందని తెలిపారు. ప్రజలందరూ కూడా ప్రభుత్వం కేటాయించిన వెబ్సైట్ ద్వారా స్వీయ జనగణనలో పాల్గొని తమ వివరాలను నమోదు చేయగలరని తెలియజేశారు. మీ సమాచారం పూర్తిగా సురక్షితంగా ఉంటుందని, జనాభా లెక్కల చట్టం 1948 ప్రకారం మీ సమాచారం గోప్యంగా ఉంచబడుతుందని, పేర్లు గుర్తింపు బహిర్గతం చేయబడవు, పనులు లేదా ఇతర ఏ దర్యాప్తుల ప్రయోజనాల కోసం ఈ సమాచారాన్ని ఉపయోగించబడదన్నారు. సర్వే సిబ్బంది గుర్తించబడిన వారు వచ్చినప్పుడు ఖచ్చితమైన సంపూర్ణమైన వివరాలు ఇవ్వాలని, మీరు సరియైన సమాచారం భవిష్యత్తులో అనేక విధాలుగా ఉపయోగపడుతుందని జనాభా గణనలో గర్వంగా పాల్గొనాలని, దేశ అభివృద్ధికి సహకరించాలని అన్నారు.

## శిలలకు ప్రాణం పోసేవారు శిల్పులూ




- సాహితీ కళా వేదిక వనపర్తి జిల్లా అధ్యక్షులు పలుస శంకర్ గౌడ్

వనపర్తి విజన్ ఆంధ్ర బ్యూరో ఏప్రిల్ 26: ప్రపంచ శిల్ప కళాదినోత్సవాన్ని(ఏప్రిల్ నాల్గవ శనివారం)పురస్కరించుకొని వంశపారంపర్యమైన శిల్పులను సాహితీ కళా వేదిక ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా సన్మానించారు. శిల్పకళను ప్రవృత్తిగా తీసుకొని శిల,దారు, సిమెంట్ లలో దేవతా విగ్రహాలను తయారు చేస్తున్న శిల్పులు బైరోజు చంద్ర శేఖర్,డా.బైరోజు శ్యాం సుందర్ సోదరులను సాహితీ కళా వేదిక సభ్యులు ఆదివారం వారి స్వగృహంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కళావేదిక జిల్లా అధ్యక్షుడు పలుస శంకర్ గౌడ్ మాట్లాడుతూ లలిత కళలలో శిల్పానిది ప్రత్యేకమైన స్థానమని అరుదైన ఆ కళను బ్రతికించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. సాంప్రదాయ శిల్పుల కుటుంబానికి చెందిన బైరోజు సోదరులు వృత్తిరీత్యా తెలుగు భాషోపాధ్యాయులు అయినప్పటికీ తమ తీరిక సమయాలలో శిల్పాలు తయారు చేస్తుంటారు. వీరు ఉమ్మడి పాలమూరు జిల్లాలోని దేవాలయాలకే గాక కర్నూలు, నల్గొండ,అదిలాబాద్ తదితర ప్రాంతాలకు దేవతా మూర్తులను తయారు చేయడం అభినందనీయం అన్నారు. వీరి శిల్ప కళా సేవను అభినందిస్తూ తెలుగు విశ్వవిద్యాలయం వంటి సంస్థలేగాక చిన్నజీయర్ స్వామి,విద్యా నృసింహభారతి,సిద్ధలింగ మహాస్వామి లాంటి ఆధ్యాత్మిక గురువులు విగ్రహ ప్రతిష్ఠా సందర్భాలలో సన్మానించింది ఆయన గుర్తు చేశారు. ఈనాటి కార్యక్రమంలో రామన్ ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మెన్ దేశి రాములు యాదవ్,గోపాలపేట ఏంఇఓ ఎస్. చంద్ర శేఖర్,సామాజికవేత్త గంధం నాగరాజు,బండారు శ్రీనివాస్,బుచ్చిబాబు,శ్రీనివాస్, సాయి దరహాస్ తదితరులు పాల్గొన్నారు.

## జనగణనలో తమ వివరాలు స్వచ్ఛందంగా నమోదు చేయించుకోవాలి: జిల్లా కలెక్టర్




వనపర్తి విజన్ ఆంధ్ర బ్యూరో ఏప్రిల్ 26:జనగణన 2027 లో భాగంగా స్వీయ జనగణన ( సెల్ఫ్ ఎన్యుమరేషన్ ) లో పాల్గొని స్వయంగా వివరాలను నమోదు చేసిన జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి. సెల్ఫ్ ఎన్యూమరేషన్ లో పాల్గొనాలని పిలుపునిచ్చారు.జనగణన 2027 లో భాగంగా ఏప్రిల్ 26 నుండి మే 10వ తేదీ వరకు జరగనున్న మొదటి విడత సెల్ఫ్ ఎన్యుమరేషన్(స్వీయ జనగణన) లో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ప్రకటనలో తెలిపారు. ఆదివారం సెల్ఫ్ ఏన్యూమరేషన్ లో పాల్గొని జనగణనలో తన వివరాలను నమోదు చేసినట్లు కలెక్టర్ పేర్కొన్నారు. ప్రభుత్వం కేటాయించిన వెబ్సైట్ ద్వారా అందరూ సెల్ఫ్ ఏన్యూమరేషన్ లో పాల్గొని, సొంతంగా వివరాలను నమోదు చేయాలని సూచించారు. ప్రక్రియ ఏప్రిల్ 26 తో మొదలై మే 10వ తేదీ వరకు కొనసాగన ఉందని అందరూ వినియోగించుకోవాలని తెలియజేశారు.

## స్కాలర్స్ కళాశాల విద్యార్థులను అభినందించిన ఎమ్మెల్యే మేఘారెడ్డి




వనపర్తి విజన్ ఆంధ్ర బ్యూరో ఏప్రిల్ 26:వనపర్తి పట్టణంలోని స్కాలర్స్ జూనియర్ కళాశాల విద్యార్థులు ఇంటర్మీడియట్ పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను ఎమ్మెల్యే తుడి మేఘారెడ్డి గారు విద్యార్థులను శాలువతో సత్కరించి అభినందించారు. లిఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం ఫలితాలలో స్కాలర్ కళాశాల విద్యార్థులు ద్వితీయ సంవత్సర బైపీసీ లో బి.మహాలక్ష్మి, ఆలీషా జి, సుస్మిత, భార్గవి, ఎంపీసీ లో కే.నర్మదా, కే.శిరీష, కే. లలిత, ప్రథమ సంవత్సరం బైపీసీలో డి పల్లవి, అప్సిన్ , బి అక్షయ లక్ష్మి, ప్రథమ సంవత్సరం ఎంపీసీలో ఏ. బన్నీ రాష్ట్రస్థాయి మార్కులు సాధించారు. ఫలితాలను సాధించిన విద్యార్థులను ప్రోత్సహించిన అధ్యాపకులను, విద్యార్థుల తల్లిదండ్రులను ఎమ్మెల్యే గారు సత్కరించి అభినందించారు.

కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ బి శ్రీనివాస్ గౌడ్ గారు, మున్సిపల్ వైస్ చైర్మన్ మధు గౌడ్ గారు, కౌన్సిలర్లు , యూత్ కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.లి

## మున్సిపల్ కార్యాలయంలో యోగాతో 'సండే - ఫండే'..

పెబ్బేరు, ఏప్రిల్ 26 (విజన్ ఆంధ్ర )రాష్ట్ర పురపాలక శాఖ సి డి ఎం ఏ, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అమలు చేస్తున్న 'ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా ఆదివారం పట్టణ మున్సిపల్ కార్యాలయంలో 'సండే - ఫండే' కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం ఈ సందర్భంగా చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ..ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు 99 రోజుల కార్యాచరణ ద్వారా పట్టణాల అభివృద్ధికి కృషి చేస్తున్నామని, అభివృద్ధిలో భాగస్వాములయ్యే ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు.యోగా నిపుణుల సమక్షంలో సూర్య నమస్కారాలు, ప్రాణాయామం, మరియు వివిధ రకాల ఆసనాలను అభ్యసించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ సుమిత్ర ఎల్లారెడ్డి, మున్సిపల్ కమిషనర్ ఖాజా అరిఫుద్దీన్, కౌన్సిలర్ జములమ్మ , వివిధ విభాగాల అధికారులు, మున్సిపల్ సిబ్బంది, పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.



## కోర్ ఏరియా గ్రామాల ప్రజలు స్వచ్ఛందంగా పునరావాస కేంద్రాలకు తరులుతున్నారు ..

**- నేడు పునఃరావస గ్రామాల ప్రజల సమావేశం**

**-నాగర్ కర్నూల్ జిల్లా అటవీ శాఖ అధికారి రేవంత్ చంద్ర వెల్లడి**

అచ్చంపేట ఏప్రిల్ 26 (విజన్ ఆంధ్ర) నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గం పరిధిలోని నల్లమల టీ ప్రాంతంలో ఉన్న అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ కోర్ ఏరియాలో నివసిస్తున్న గ్రామాల ప్రజలు స్వచ్ఛందంగా ప్రభుత్వం నిర్ణయించిన పునరావస కేంద్రాలకు తరలుతున్నారని జిల్లా అడవి శాఖ అధికారి రేవంత్ చంద్ర ఆదివారం ఒక ప్రకటనలో వెల్లడించారు కోర్ ఏరియాలో ఉన్న ప్రజలపై ఎలాంటి ఒత్తిడిలు పెట్టడం లేదని వారు స్వయంగా గ్రామాలను కాలు చేస్తూ ప్రభుత్వం చేపడుతున్న పునరావాస కార్యక్రమానికి మద్దతు తెలుపుతున్నట్లు కోరు గ్రామాల ప్రజలు స్వచ్ఛందంగా సోమవారం సమావేశం నిర్వహించినట్లు జిల్లా శాఖ అధికారి తెలిపారు ఉదయం 10:30 గంటలకు అచ్చంపేట పట్టణంలోని జిల్లా అటవీశాఖ కార్యాలయంలో ఆయా గ్రామాల్లో ప్రజలు ఒక ప్రత్యేక సమావేశం నిర్వహించనున్నారని తెలిపారు ఈ సమావేశంలో పునరావసంపై గ్రామస్తుల అభిప్రాయాలు వారి నిర్ణయాల వెనుక ఉన్న కారణాలు భవిష్యత్తు ప్రణాళికలు వంటి అంశాలు వివరంగా గ్రామాల ప్రజలే వివరించడం ఉన్నట్లు ఆయన తెలిపారు అటవీ సంరక్షణలో తో పాటు వన్యప్రాణుల రక్షణకు ప్రాప్తం ఇస్తూ ప్రభుత్వం అమలు చేస్తున్న పునరావస్తా కార్యక్రమంలో భాగంగా గ్రామస్తులు స్వచ్ఛందంగా ముందుకు రావడం అభినందనీయమని ఆయన పేర్కొన్నారు టైగర్ రిజర్వుకోరులే కొరియర్లో మానవ నివాసాలు తగ్గడం వల్ల పర్యావరణ సమతుల్యతకు మరియు వన్యప్రాణుల సౌరక్షణకు అనుకూల పరిస్థితులు ఏర్పడతాయని ఆయన తెలిపారు ఈ సమావేశం ద్వారా గ్రామస్తులు నిర్ణయాన్ని ప్రజలకు ముఖ్యంగాసంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం అందిస్తున్న ప్రభువా సౌకర్యాలు భూసేకరణ నివాస ఏర్పాట్లు ఇవ్వనోపాధి అవకాశాలు వంటి అంశాలపై సమావేశంలో చర్చ జరగనట్లు ఆయన తెలిపారు.

## పలు వివాహాలకు హాజరైన మాజీ మంత్రి



వనపర్తి విజన్ ఆంధ్ర బ్యూరో ఏప్రిల్ 26: వనపర్తి జిల్లాలో జరిగిన పలు వివాహ వేడుకల్లో పాల్గొన్న మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి.వనపర్తి పట్టణం ఎన్ వి అర్ ఫంక్షన్ హాల్ గాంధీ నగర్ కి చెందిన గంధం పృథ్వి రాజ్- కీర్తినల వివాహానికి హాజరై నూతన వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించిన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి. .వనపర్తి పట్టణం, దాచ లక్ష్మయ్య ఫంక్షన్ హాల్ లో జరిగిన గణేష్ - జ్యోతి ల వివాహనికి హాజరై నూతన వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించారు.వనపర్తి పట్టణం ఇందు గార్డెన్స్ లో జరిగిన కీర్తన - వంశీధర్ రెడ్డి ల వివాహానికి హాజరై నూతన వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించారు. వనపర్తి పట్టణంలోని ఫంక్షన్ హాల్లో నిర్వహించిన నారాయణ దాస్ వారి వివాహ కార్యక్రమానికి హాజరై నూతన వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించారు.పెబ్బేరు మండలం విలియం కొండ గ్రామానికి చెందిన త్రయ,భరత్ ల వివాహ కార్యక్రమానికి హాజరై నూతన వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించారు. కార్యక్రమంలో మాజీ మంత్రి వెంట జిల్లా పార్టీ అధ్యక్షులు గట్టు యాదవ్ , జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్ , కౌన్సిలర్ మురళి, సాగర్, శ్రీకర్, చింటూ, పెబ్బేర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కవితమ్మపంచజన్యంతోనేరాష్ట్రం అన్ని రంగాల్లోఅభివృద్ధి.

**- టిఆర్ఎస్ నారాయణపేటజిల్లా అధ్యక్షులుగవినోళ్ల శ్రీనివాస్.**

నారాయణపేట ఏప్రిల్ 26 (విజన్ ఆంధ్ర): పంచ జన్యం విద్య వైద్యం ఉపాధి సామాజిక న్యాయం వంటి పథకాలతో టీఆర్ఎస్ వ్యవస్థాపకురాలు కల్వకుంట్ల కవితమ్మ ద్వారానే రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని నారాయణపేట టిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులుగవినోల్లశ్రీనివాస్ ఆదివారం ఒక ప్రకటనలో ఆశాభావం వ్యక్తం చేశారు. నారాయణపేటజిల్లా ప్రజలు వివిధ మండలాల నాయకులకు, కార్యకర్తలకు ఆవిర్భావ సభ విజయవంతం చేయడంతో కృతజ్ఞతలు తెలిపారు.పాంచజన్యం ద్వారా విద్య, వైద్యం, ఉపాధి, సామాజిక న్యాయం వంటి పథకాల ద్వారా ప్రజలతో పాటు రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తున్న కల్వకుంట్ల కవిత కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు . తెలంగాణఉద్యమకారులను ఆదుకునివారిని గుర్తించిన్యాయం చేసేందుకు కృషి చేస్తానని వెల్లడించడం శుభసూచకమన్నారు. కవితమ్మ పార్టీ పేరు టిఆర్ఎస్ గా పెట్టడం వల్ల తెలంగాణ ప్రజలకు ఇన్నాళ్లు ఉన్న తెలియని వెలితి తొలగి, మళ్ళీ పేగు బంధం బలపడిందని అభిప్రాయపడ్డారు. అక్క పార్టీ ఆవిర్భావ సభలో మాట్లాడిన మాటలతో రాష్ట్ర ప్రజలు మెచ్చుకునే విధంగా స్పీచ్ ఇవ్వడం పార్టీ బలోపేతానికి దోహదపడుతుందన్నారు. తెలంగాణ రాష్ట్ర సేన పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని నారాయణపేట జిల్లాలో నెలకొన్న వివిధ సమస్యల పరిష్కారం కోసం నిర్విరాగమంగా పోరాడుతానని తెలిపారు. టిఆర్ఎస్ పార్టీలోకి మేధావులు సీనియర్ నాయకులు కార్యకర్తలు రావాలని పిలుపునిచ్చారు.

## హజ్ యాత్రికులను సన్మానం

- మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



వనపర్తి విజన్ ఆంధ్ర బ్యూరో ఏప్రిల్ 26:మాజీమైనారిటీ అధ్యక్షులు జోహెబ్ హుస్సేన్ ఆధ్వర్యములో జరిగిన హజ్ యాత్రికుల అభినందన సభలో పాల్గొని హజ్ యాత్రికులను ఘనంగా సన్మానించారు.హజ్ యాత్ర చేస్తున్న ఇంతియాజ్,గూడు.మహమూద్,అజీమ్,అబూబకర్,అనీస్,సలీం,మతీన్, ఫరూక్,అజీజ్ ఖాన్,మాలిక్ ఖాన్,ఫైజాన్,మహమూద్,అజ్మత్ మరియు కుటుంబ సభ్యులను అభినందించారు. నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ ఆత్మశుద్ధి మరియు పవిత్ర జీవిత సంకల్పం కోసమే ముస్లిం సోదరులు హజ్ యాత్ర చేస్తారని అన్నారు. హజ్ యాత్రతో శక్తివంతమైన ఆత్మస్థైర్యం కలిగి లోక కళ్యాణం కోసం కృషి చేస్తారని పవిత్ర లక్ష్యంతో సాగే యాత్ర విజయవంతం కావాలన్నారు. తెలంగాణలో సుపరిపాలన రావాలని అల్లాను ప్రార్థించాలని ఆకాంక్షించారు. హజ్ యాత్రికులకు సన్మానం,విందు ఏర్పాటు చేసిన జోహెబ్ హుస్సేన్ ను అభినందించారు. కార్యక్రమములో గట్టు యాదవ్ వాకిటి శ్రీధర్ పలుస రమేష్ గౌడ్ నందిమల్ల అశోక్, కౌన్సిలర్.శ్రీకర్గౌడ్,బండారు.కృష్ణ,సమద్,స్టార్. రహీమ్,యూసుఫ్, డ్యానియల్,హారీఫ్,ఏ.కె.పాషా,ఇంతియాజ్ తదితరులు పాల్గొన్నారు.

## పేట జిల్లా కలెక్టర్ గా ప్రియాంక



నారాయణపేట ప్రతినిధి ఏప్రిల్ 26 (విజన్ ఆంధ్ర) జిల్లా కలెక్టర్ గా సిహెచ్ ప్రియాంకను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణరావు శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈమె ఐఅండ్పీఆర్ కమిషనర్ గా విధులు నిర్వ ర్తిస్తూ బదిలీపై ఇక్కడకు రానున్నారు. తెలంగాణ రాష్ట్రానికి చెందిన 2018 బ్యాచ్ ఐఏఎస్ అధికారిణి. తెలంగాణ సమాచార, పౌర సంబంధాలశాఖ ప్రత్యేక కమిషనర్గా 2025, జూన్ 15న బాధ్యతలు స్వీకరించారు. జనరల్ అడ్మి నిస్ట్రేషన్ డిపార్ట్మెంట్లో ఈఓ స్పెషల్ సెక్రటరీగాచెక్క ప్రియాంకఅదనపు బాధ్యతలు నిర్వహిస్తున్నారు . అం తకుముందు మున్సిపల్ పరిపాలన, పట్ట ణాభివృద్ధిశాఖలో డిప్యూటీ కార్యదర్శిగా పనిచేశారు.59 రోజులకే ప్రతీక్ జైన్ బదిలీ.. 2017 బ్యాచ్కు చెందిన ప్రతీక్ జైన్ ఫిబ్రవరి 26న జిల్లా కలెక్టర్గా నియమితులయ్యారు. వికారాబాద్ నుంచి బదిలీపై ఇక్కడి వచ్చారు. కేవలం 59 రోజులు మాత్రమే జిల్లాలో విధులు నిర్వర్తించారు. ఆయన సంగారెడ్డి జిల్లా కలెక్టర్ గా బదిలీపై వెళ్లారు.

## రేపు టిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం

వనపర్తి విజన్ ఆంధ్ర ఏప్రిల్ 26:వనపర్తి జిల్లా కేంద్రంలోని భారత రాష్ట్ర సమితి బి,ఆర్,ఎస్ పార్టీ కార్యాలయం తెలంగాణ భవన్ లో సోమవారం బి,ఆర్,ఎస్ పార్టీ ఆవిర్భావం దినోత్సవ సందర్భంగా జెండా ఆవిష్కరణ కార్యక్రమనికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర సాధకులు తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పాల్గొనాన్నునరాని పట్టణ అధ్యక్షులు పలుస రమేష్ గౌడ్, పట్టణ కార్యదర్శి పరంజ్యోతి ఒక ప్రకటనలో తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ పట్టణ మండలాల ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు ఉ ద్యమకారులు పార్టీ కార్యకర్తలు పార్టీ నాయకులు అభిమానులు కళాకారులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బి,ఆర్,ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పలుస రమేష్ గౌడ్, పట్టణ ప్రధాన కార్యదర్శి వనపర్తి గంధం పరంజ్యోతి పిలుపునిచ్చారు.